
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
5
మంగళవారం 6 ఆగస్టు 2024





ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న అధికారులు

విద్యాసామర్థ్యాలు పెంచేలా కసరత్తు

- నవంబరులో జాతీయస్థాయిలో 3, 6, 9 తరగతులకు న్యాస్
- కార్యాచరణ రూపొందించిన విద్యాశాఖ
- జిల్లాలో ఉపాధ్యాయులకు శిక్షణ పూర్తి

సిద్దిపేట క్రైం, ఆగస్టు 5: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో కనీస విద్యాసామర్థ్యాలు పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అందుకు పలు కార్యక్రమాలను చేపడుతుంటాయి. విద్యా సామర్థ్యాలను తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం న్యాస్ (నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే)ద్వారా జాతీయస్థాయిలో మూడేళ్లకు ఒకసారి ప్రభుత్వ పాఠశాలల్లో సర్వే చేపడుతుంది. గతంలో 2017, 2021లో కేంద్ర ప్రభుత్వం సర్వే నిర్వహించింది ఈ సారి నవంబరులో నిర్వహించేందుకు (ఎస్సీఈఆర్టీ) స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ కసరత్తు చేస్తుంది.

ఈ సంవత్సరం మూడు తరగతుల వారికే..

గతంలో 2017, 2021లో రెండుసార్లు 3, 5, 8, 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సారి ఎంపిక చేసిన పాఠశాలల్లో 3, 6, 9వ తరగతుల వారికి హిందీ తప్ప అన్ని సబ్జెక్టుల్లో పరీక్ష నిర్వహిస్తారు. 2017, 2021లో నిర్వహించిన 'న్యాస్' ఫలితాల్లో సిద్దిపేట జిల్లా వెనుకబడగా.. ఈ సారి మంచి ఫలితాలు సాధించేందుకు జిల్లావిద్యాశాఖ యంత్రాంగం కసరత్తు చేస్తుంది. న్యాస్ సర్వే ఫలితాల గురించి జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ పూర్తయింది. న్యాస్ ఫలితాల ఆధారంగా విద్య మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులను కేటాయిస్తుంది.

జిల్లాను అగ్రస్థానంలో ఉంచుతాం



ఈసారి జాతీయస్థాయిలో నిర్వహించే న్యాస్ సర్వే ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళిక సిద్ధం చేశాం. ఇందుకు జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ కూడా పూర్తయింది. గత న్యాస్ సర్వే ఫలితాల్లో జిల్లా వెనుకబడి ఉన్నది. ఈసారి జిల్లాను అగ్రస్థానంలో ఉంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి.

- శ్రీనివాస్‌రెడ్డి, డీఈవో, సిద్దిపేట



మిడ్‌మానేరు నుంచి అనంతగిరి(అన్నపూర్ణ) రిజర్వాయర్‌లోకి ప్రారంభమైన ఎత్తిపోతలు

నీళ్లొస్తున్నాయ్..

నీళ్లు లేక నిండుకున్న రిజర్వాయర్లకు నిండుదనం రాబోతున్నది. ఆరునెలలుగా వెలవెలబోతున్న జలాశయాలకు పునరుజ్జీవం కలగనున్నది. పంటలు వేసి సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగం ఆశలు తీరనున్నాయి. సరిపడా వర్షాలు లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులంతా కాళేశ్వరం ఎత్తిపోతల వైపే ఎదురు చూశారు. పరిస్థితి విషమిస్తుండడంతో తాజాగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సైతం ప్రభుత్వానికి లేఖ రాశారు. మొత్తమ్మీద సర్కారు కరుణించి మిడ్‌మానేరు ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సోమవారం నుంచి జిల్లా సరిహద్దులో ఉన్న అనంతగిరి(అన్నపూర్ణ) రిజర్వాయర్‌లోకి జలాలు వచ్చి చేరుతున్నాయి.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, ఆగస్టు 5

- మిడ్‌మానేరు నుంచి నీటి ఎత్తిపోత
- అనంతగిరి రిజర్వాయర్ మీదుగా జిల్లాకు..
- రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌కు జలకళ
- అడుగంటిన జలాశయాలకు పునరుజ్జీవం
- 50 టీఎంసీలు ఎత్తిపోస్తేనే ప్రయోజనం

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో అన్నపూర్ణ, రంగనాయకసాగర్, కొమురవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్‌లను నిర్మించగా గౌరవెల్లి రిజర్వాయర్ తుదిదశలో ఉంది. ఈ రిజర్వాయర్లలో సుమారు 80 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఉంది. వానాకాలంలో ఈ రిజర్వాయర్లలోకి నీటిని ఎత్తిపోస్తే యాసంగి సీజన్‌లోనూ పంటలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. గడిచిన పలు సందర్భాల్లోనూ ఇది రుజువైంది.

మిడ్‌మానేరు టు సిద్దిపేట

గత నాలుగు దఫాలుగా మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిడ్‌మానేరు ద్వారా జిల్లాలోకి గోదావరి జలాలను ఎత్తిపోశారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఎత్తిపోతలకు అనుకూలంగా లేకపోవడంతో నీలినీడలు కమ్ముకున్నాయి. ఈసారి సిద్దిపేట జిల్లాలోని రిజర్వాయర్ల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. అయితే రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న రాజరాజేశ్వర మిడ్‌మానేరు రిజర్వాయర్‌లోకి వరద నీరు రావడంతో జలకళ సంతరించుకుంది. ఈ రిజర్వాయర్‌గుండానే లోయర్ మానేరు డ్యామ్‌లోకి నీటిని తరలిస్తుంటారు. అటువైపు నీటిని తరలిస్తే జిల్లాలోని రిజర్వాయర్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతుంది. అందుకే రిజర్వాయర్లలోకి వెంటనే నీటిని ఎత్తిపోయాలనే డిమాండ్లు నెలకొన్నాయి. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సైతం రైతుల విన్నపాన్ని సర్కారు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మొదటి దశగా మిడ్‌మానేరు నుంచి నీటిని ఎత్తిపోయడానికి రంగం సిద్ధమైంది. ముందుగా జిల్లా సరిహద్దులో ఉన్న అనంతగిరి రిజర్వాయర్‌కు ఎత్తిపోతల ప్రారంభమైంది. ఈ రిజర్వాయర్ గుండా రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లోకి జలాలను తరలిస్తారు.



నీళ్లు లేక వెలవెలబోతున్న రంగనాయకసాగర్ రిజర్వాయర్

50 టీఎంసీలు అవసరం

వచ్చే వానాకాలం వరకు సాగు, తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ప్రస్తుతం 50 టీఎంసీల నీటిని ఎత్తిపోయాల్సిన అవసరం ఉంది. 3.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న అనంతగిరి రిజర్వాయర్‌లో 0.75 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. 3 టీఎంసీల రంగనాయక సాగర్‌లో 0.67 టీఎంసీలు, 50 టీఎంసీల మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో 8.5 టీఎంసీలు, 15 టీఎంసీల కొండపోచమ్మసాగర్‌లో కేవలం 4.5 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఇవన్నీ పూర్తిస్థాయిలో రైతులకు ప్రయోజనంగా మారాలంటే దాదాపు 50 టీఎంసీలు ఎత్తిపోయాలి. అనంతగిరి, రంగనాయకసాగర్‌లోకి సుమారుగా 6 టీఎంసీలు, మల్లన్నసాగర్‌లోకి 25 టీఎంసీలు, కొండపోచమ్మసాగర్‌లోకి 12 టీఎంసీలు నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాల్సి ఉంది. మల్లన్నసాగర్ నుంచి శామీర్‌పేట చెరువు మీదుగా హైదరాబాద్‌లో గల ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువుల్లోకి నీటిని తరలిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అదే విధంగా మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్, సిద్దిపేటకు తాగునీటి సరఫరా చేసే ప్రణాళిక కూడా సిద్ధమైంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్లకు అనుసంధానంగా ఉన్న కాలువల ద్వారా సంగారెడ్డి, హల్దీ కాలువల్లోకి నీటిని విడుదల చేస్తున్నారు. ఇవన్నీ సాధ్యం కావాలంటే రిజర్వాయర్లు నిండుకుండలుగా మారాల్సి ఉంది.

చెరువులు, వాగుల్లోకి తరలించేలా

జిల్లాలో ఇప్పటివరకు సరిపడా వర్షాలు పడిన దాఖలాలు లేవు. ఫలితంగా జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగుల్లోకి నీరు చేరడం లేదు. వర్షాల ద్వారా వచ్చిన వరదలతో ప్రతీసారి చెరువులు, కుంటలు, వాగులు జలకళను సంతరించుకునేవి. కానీ ఈసారి ఆ పరిస్థితి లేదు. అందుకే రిజర్వాయర్లలోకి నీటిని ఎత్తిపోయగానే ముందుగా చెరువులు, వాగుల్లోకి నీటిని తరలించేలా ప్రయత్నించాలి. చెరువులు, కుంటలు నిండుకుండల్లా మారిన తర్వాత రిజర్వాయర్‌లోనూ పూర్తి సామర్థ్యంతో నీళ్లు ఉండేలా చూడాలి. ఇలా చేస్తేనే ఏడాది పాటు సాగు, తాగునీటి ఇబ్బందులు తలెత్తవు.



ఆరునెలలుగా కాలువల్లో నీటి ప్రవాహం లేక పెరిగిన పిచ్చి మొక్కలు



శ్రీశైల మల్లన్నకు పొన్నం ప్రత్యేక పూజలు

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైల మల్లికార్జునస్వామిని సోమవారం రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు దర్శించుకున్నారు. శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. విభజన హామీలు సామరస్యంగా పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించాలని కోరుకున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో, అభివృద్ధి వైపు ముందుకు సాగాలని స్వామి వారిని కోరుకున్నట్లు చెప్పారు. అవసరం అయితే, అన్ని మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు ఏసీ బస్సులు నడుపుతామని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి ప్రతిరోజూ రాత్రి పది గంటలకు ఏసీ బస్సు నడిచేలా చర్యలు తీసుకుంటామన్నారు.

- హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 5

మంచం పట్టిన పెద్దతండ

- ప్రతీ ఇంట్లో జ్వరాలు
- పట్టించుకోని వైద్య సిబ్బంది
- మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని వినతి

అక్కన్నపేట, ఆగస్టు 5: అక్కన్నపేట మండలంలోని పెద్ద తండ మంచం పట్టింది.. 15 రోజులుగా తండావాసులు తీవ్ర జ్వరాలతో బాధపడుతున్నారు. గ్రామంలోని చాలామందికి రక్త కణాలు తగ్గగా మరికొందరు టైఫాయిడ్, విష జ్వరాలు, మలేరియా బారిన పడ్డారు. ప్రతి ఇంట్లో ఇద్దరి నుంచి ఐదుగురు చొప్పున చికిత్స పొందుతున్నారు. తండాలో మురుగుకాలువను సరిగా శుభ్రం చేయకపోవడం వలన దోమలు వృద్ధి చెందుతున్నాయని తండావాసులు ఆరోపిస్తున్నారు. తండాలో 100 మందికి పైగా జ్వరాలతో బాధపడుతున్నా వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు ఎవరూ పట్టించుకోవడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. తండాకు చెందిన అనేక మంది హుస్నాబాద్, కరీంనగర్, సిద్దిపేట, హన్మకొండకు వెళ్లి ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వైద్యాధికారులు స్పందించి పెద్దతండాలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని తండావాసులు కోరుతున్నారు.



అక్కన్నపేట మండలంలోని పెద్దతండ

15 రోజుల నుంచి తీవ్ర జ్వరం



- రాంబాబు నాయక్, పెద్ద తండా

15 రోజుల నుంచి తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నా.. తండాలోని ప్రతీ ఇంట్లో జ్వరాలతో బాధపడుతున్నారు. ప్రభుత్వ వైద్య సిబ్బంది ఎవరూ ఇంతవరకు సందర్శించలేదు. హుస్నాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకుంటే రక్తకణాలు తగ్గాయని రిపోర్టులో వచ్చింది. మందులు వాడుతూ చికిత్స తీసుకుంటున్నాను.



పది రోజులుగా మంచం నుంచి లేవట్లేదు

- గుగులోతు సరోజన, పెద్ద తండా



పదిరోజుల నుంచి మంచం నుంచి లేవట్లేదు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నా. అయినా ఇంకా తగ్గలేదు. మా తండాలో అందరూ కూడా జ్వరాలతో బాధపడుతున్నారు. సర్కారు స్పందించి ఆదుకోవాలి.

అమెరికాలో కూటిగల్ గ్రామ యువకుడు మృతి

ధూళిమిట్ట, ఆగస్టు 5 : సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలం కూటిగల్ గ్రామానికి చెందిన తుషాలపురం మంగ-మహదేవ్ కుమారుడు సాయిరోహిత్ గతేడాది డిసెంబరులో ఉన్నత చదువుల కోసం అమెరికాలోని వాషింగ్టన్ సిటీ సియాటిల్‌కు వెళ్లాడు. గత నెల జూలై 22న తప్పిపోయి జూలై 24న సమ్మామిష్ సరస్సు దగ్గర మరణించినట్లు గుర్తించారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారి సహాయంతో మృతదేహన్ని ఇండియాకు తీసుకువస్తున్నట్లు బంధుమిత్రులు తెలిపారు.



సాయిరోహిత్

ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను సందర్శించిన కలెక్టర్

సిద్దిపేట అగ్రికల్చర్, ఆగస్టు 5: సిద్దిపేటలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను కలెక్టర్ మనుచౌదరి సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. ఇర్కోడ్‌లోని మేకలను కోయడానికి ఉపయోగించే స్లాటర్ హౌస్‌ను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన తాజా కూరగాయలు ఆకుకూరలు, మటన్, చికెన్, చేపలను మాత్రమే విక్రయించేలా పర్యవేక్షణ చేయాలని, నిర్ణీత ధరలకు మాత్రమే అమ్మేలా చూడాలని మార్కెటింగ్ సెక్రటరీ వెంకటయ్యను ఆదేశించారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు.



ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను పరిశీలించి పలు సూచనలు చేస్తున్న కలెక్టర్ మనుచౌదరి

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

మర్కుక్ : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తి విద్యార్థుల సమక్షంలో ప్రారంభించారు. జిల్లా యంత్రాంగం, మండల అధికారులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పల్లెప్రకృతి వనాన్ని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో అబ్జలుద్దీన్, ప్రధానోపాధ్యాయుడు లతి సైదా, ఉపాధ్యాయులు నరోత్తం రెడ్డి, యాదిరెడ్డి, శ్రీనివాస్, విద్యాకర్‌రెడ్డి, ఫణీంద్రశర్మ, శైలజ, రమాదేవి, షాబొద్దీన్, కార్యదర్శి నరేందర్, అంగన్వాడి టీచర్లు సంతోషి, సుజాత, జైభునిస తదితరులున్నారు.

గ్రామాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

కొండపాక : గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రతతో పాటు మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంచి సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామంలో పర్యటించారు. అనంతరం జరిగిన గ్రామసభలో మాట్లాడారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్లు తప్పనిసరి ఉండాలని చెప్పారు. అనంతరం గ్రామంలోని ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగారు. గ్రామ మహిళతో కలిసి పాఠశాల ఆవరణలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీపీవో దేవకీదేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తిమ్మారెడ్డిపల్లి గ్రామ ప్రత్యేకాధికారి ప్రియదర్శిని, పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డి పాల్గొన్నారు.



తిమ్మారెడ్డిపల్లిలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

ప్రజావాణికి 50 దరఖాస్తులు

సిద్దిపేట అగ్రికల్చర్: అర్జీదారులు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్‌లో అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తంగా దరఖాస్తులు 50 వచ్చాయి. సంబంధిత అధికారులు ఆయా దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ సతీష్

మీర్జాపూర్‌లో నాటుబాంబు కలకలం

- పొలం వద్ద పశువులను మేపుతుండగా ఘటన
- యువకుడి చేతికి తీవ్రగాయాలు
- వరంగల్ ఆసుపత్రికి తరలింపు

హుస్నాబాద్‌రూరల్, ఆగస్టు5: హుస్నాబాద్ మండలం మీర్జాపూర్‌లో నాటుబాంబు పేలి యువకుడికి చేతికి తీవ్రమైన గాయాలైన సంఘటన కలకలం రేపింది ఈ ఘటన సోమవారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుస్నాబాద్ మండలం మీర్జాపూర్‌కు చెందిన ఎండి ఖలీం ఉదయం తన వ్యవసాయ బావి వద్ద పశువులను, మేకలను మేపుతున్నాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా పెద్దశబ్దం రావడంతో చుట్టుపక్కల రైతులు వెళ్లి చూడగా నాటుబాంబుపేలి ఖలీం చేతివేళ్లు, కాలుకు గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. చికిత్స నిమిత్తం ఖలీంను వరంగల్ ఎంజీఎంకు తరలించారు. విషయం తెలుసుకున్న హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్‌కుమార్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. అడవి పందులను వేటాడేందుకు గుర్తుతెలియన వేటగాళ్లు నాటుబాంబులను అమర్చి ఉంటారని అనుమానిస్తున్నారు. అయితే ఈనాటుబాంబు గతంలో ఎప్పుడైనా పెట్టి మరిచిపోయారా? లేక ఇటీవల అడవి పందుల కోసం ఏర్పాటు చేసినవా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పల్లెల్లో పంచాయతీ పోరు

- ఎన్నికలకు కసరత్తు షురూ
- వార్డుల మ్యాపింగ్, ఓటరు జాబితాపై ఆపరేటర్లకు శిక్షణ
- ప్రత్యేకాధికారుల పాలనపై ఫిర్యాదులతో అప్రమత్తమైన ప్రభుత్వం
- గ్రామాల్లో కుంటుపడిన అభివృద్ధి
- నిధులు రాక.. అజమాయిషీ లేక ప్రజలకు అవస్థలు



కొండాపూర్ పంచాయతీ కార్యాలయం

మెదక్, ఆగస్టు 5: గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. రాష్ట్రంలో బీసీ కులగణన, పాత రిజర్వేషన్లు మార్చిన తర్వాతే ఎన్నికలు జరుగుతాయనుకుంటున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని పకటించారు. ఈమేరకు నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌లో డాటాఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కూడా ఇచ్చారు. ఓటర్‌లిస్ట్ మెర్జింగ్ స్టేట్‌మెంట్ తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు వచ్చినట్టు తెలిసింది. దీంతో గ్రామాల్లో ఎన్నికలపై చర్చలు మొదలయ్యాయి. ఉమ్మడి జిల్లాలో 1,615 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి.

ఆరు నెలలుగా ప్రత్యేక పాలన

పంచాయతీల పాలకవర్గాల గడువు జనవరి 31తో ముగియడంతో గ్రామాల్లో ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నది. అంతకుముందు అసెంబ్లీ ఎన్నికల హడావుడి కారణంగా నుంచి పంచాయతీలకు నిధులు అంతంతమాత్రంగానే అందాయి. దీంతో, దాదాపు ఏడాదిగా పల్లెల్లో అభివృద్ధి కుంటుపడింది. వానాకాలం సీజనల్ రోగాలు ప్రబలకుండా కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా పంచాయతీలలో నిధులు కరువయ్యాయి. కొత్తగా ఏర్పాటైన గిరిజన పంచాయతీల్లో అప్పట్లో ట్రాక్టర్ల రుణాల ఈఎంఐలు చెల్లించడానికి సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల 15వ ఆర్థిక సంఘ నిధులు విడుదలైనట్లు ప్రభుత్వం ప్రకటించినా ఇంకా అనేక పంచాయతీ ఖాతాల్లో జమ కాలేదని మాజీ సర్పంచులు వాపోతున్నారు. మరోవైపు ప్రజలకు ప్రత్యేకాధికారులు అందుబాటులో లేకపోవడం మూలంగా పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ప్రస్తుతం నియమితులైన ప్రత్యేకాధికారులు తమ శాఖల పనులకే పరిమితమవుతూ సభలు, సమావేశాలకు మాత్రం హాజరవుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

ఉమ్మడి జిల్లాలో మొత్తం పంచాయతీలు 1,615

సిద్దిపేట	499
సంగారెడ్డి	647
మెదక్	469

వార్డులు 14,336

సిద్దిపేట	4,476
సంగారెడ్డి	5,778
మెదక్	4,082

వార్డు మ్యాపింగ్, ఓటరు జాబితాపై శిక్షణ

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో అధికార యంత్రాంగం కార్యాచరణ పారంభించింది. ఇందుకోసం వార్డుల మ్యాపింగ్, ఓటరు జాబితా తయారీపై డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అధికారులు శిక్షణ ఇచ్చారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి పోలింగుకు కొన్ని నెలల ముందే ఓటరు జాబితా సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితా రూపకల్పనకు ఉమ్మడి జిల్లా నుంచి 15 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఎంపికచేసి శిక్షణ ఇప్పించారు. ముందుగా వార్డుల మ్యాపింగ్, వార్డులవారీగా ఓటర్ల జాబితా రూపొందించే ప్రక్రియపై అవగాహన కల్పించారు. వీరు రూపొందించిన జాబితాను జిల్లా అధికారులు పరిశీలించి ఓటరు తుది జాబితా వెల్లడిస్తారు.


పాత రిజర్వేషన్లేనా?

గత ప్రభుత్వం పంచాయతీల్లో రిజర్వేషన్ల గడువు పది సంవత్సరాలకు పెంచుతూ చట్టం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టిన అనంతరం, వాటి ఆధారంగానే రిజర్వేషన్లలో మార్పులు తీసుకురావాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఈ ప్రక్రియ వ్యయ ప్రయాసలతో కూడుకొని ఉండడం, సమయాభావం కారణంగా పాత రిజర్వేషన్ల ఆధారంగానే ఎన్నికలు జరుగుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



























భర్తతో గొడవ పడి..
ఇద్దరు పిల్లలతో సహా భార్య అదృశ్యం



పిల్లలతో శ్రీలత(ఫైల్)

సంగారెడ్డి క్రైం, ఆగస్టు 5 : కుటుంబ సమస్యల విషయంలో భర్తతో గొడవ పడి ఇద్దరు పిల్లలతో సహా భార్య అదృశ్యమైన ఘటన సంగారెడ్డి పట్టణంలో చోటుచేసుకున్నది. పట్టణ సీఐ ఎన్.భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాయికోడ్ మండల కేంద్రానికి చెందిన మంగలి వెంకటేశ్ తన భార్య శ్రీలత(30), ఇద్దరు పిల్లలు సరస్వతి(5), సాత్విక్(4)లతో కలిసి బతుకుదెరువు కోసం సంగారెడ్డికి వచ్చి ప్రగతినగర్‌లో ఓ అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. వెంకటేష్ సెలూన్‌షాపులో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆదివారం శ్రీలత భర్త వెంకటేష్‌తో గొడవ పడింది. భర్త ఇంట్లో లేని సమయంలో ఇద్దరు పిల్లలను తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయింది. వెంకటేష్ ఇంటి చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. సోమవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ భాస్కర్ తెలిపారు. శ్రీలత, సరస్వతి, సాత్విక్ గురించి తెలిస్తే 8712661830 లేదా 8712656718 నంబర్లకు ఫోన్‌చేయాలని సీఐ సూచించారు.

ఉపాధి కూలీల హక్కులను పరిరక్షించండి

● కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శికి నరేగా బృందం వినతి

గజ్వేల్, ఆగస్టు 5: ఉపాధిహామీ కూలీల హక్కులను పరిరక్షించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శైలేష్‌కుమార్‌సింగ్‌కు నరేగా బృందం సభ్యులు విన్నవించారు. ఢిల్లీ కృషిభవన్‌లోని కేంద్ర కార్యాలయంలో వివిధ రాష్ట్రాలకు చెందిన దళిత, ప్రజా, కార్మిక సంఘాలకు చెందిన 15మంది బృందం సభ్యులు సుదీర్ఘంగా ఆయా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్దలింగన్నగారి శంకర్ ఉపాధి కూలీల జాబ్‌కార్డులను తొలగింపు అన్యాయమని, ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు. తెలంగాణలో ఐదు లక్షలకుపైగా జాబ్‌కార్డులను తొలగించారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

● అత్తింటి వారే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు

● న్యాయం చేయాలని పీఎస్ ఎదుట మృతుడి బంధువుల ఆందోళన

చిన్నశంకరంపేట, ఆగస్టు 5 : కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య చేసుకోగా చిన్నశంకరంపేట మండలంలోని మలుపల్లి గ్రామంలో సోమవారం ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన చిటుకుల నర్సింహులుకు ఇద్దరు కూతుర్లు. పెద్ద కూతురు ప్రవళికకు నిజామాబాద్ జిల్లా ధర్మారం గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్‌తో 12 ఏళ్ల క్రితం వివాహం కాగా, ఇల్లరికం వచ్చారు. కొన్ని నెలల నుంచి వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. వారం రోజులక్రితం ఉదయ్‌కిరణ్ కుటుంబసభ్యులను కొట్టాడని ప్రవళిక పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన తల్లి రాణికి పోలీసులు కిరణ్‌ను అప్పగించారు. ఆదివారం ఉదయం మలుపల్లి గ్రామ డంపుయార్డులో ఉదయ్‌కిరణ్ ఉరేసుకుని కనిపించాడు. ఉదయ్‌కిరణ్‌ను పథకం ప్రకారం హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని అతడి తల్లి రాణి, బంధువులు ఆరోపించారు. అత్తగారింటి ఎదుట ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమ్మిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆదివారం పోస్టుమార్టం చేసిన డెడ్ బాడిని మృతుని కుటుంబీకులకు అప్పగించకుండా ఆలస్యం చేశారు. అనుమానం వ్యక్తం చేసిన ఉదయ్‌కిరణ్ బంధువులు పోలీస్‌స్టేషన్ ఎదుట చేగుంట-మెదక్ రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. న్యాయం జరిగేవరకు ఆందోళన విరమించబోమని భీష్మించుక్కూర్చున్నారు. మృతుడి శరీరంపై గాయాలు ఉన్నాయని, హత్యకు కారకులైన వారిని పోలీసులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్, చేగుంట ఎస్ఐ బాల్‌రాజు ఆందోళనకారులను సముదాయించారు. మృతదేహాన్ని రీపోస్టుమార్టం చేయాలని ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. రామాయంపేట సీఐ వెంకటరాజగౌడ్ సాయంత్రం మలుపల్లిని సందర్శించి మృతుడి ఆత్మహత్యకు గల కారణాలను కుటుంబీకులను అడిగి తెలుసుకున్నారు. అత్తింటి వారే హత్య చేసినట్లు బంధువులు, గ్రామస్థులు ఆరోపించగా కొంతమంది గ్రామ పెద్దలు, బాధితులను మెదక్ మార్చురికి తీసుకెళ్లారు. మృతదేహాన్ని చూపించగా ఎలాంటి గాయాలు లేనట్లు సీఐ తెలిపారు. ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి పోస్టుమార్టం రిపోర్టు రాగానే తదుపరి చర్యలు తీసుకుంటామని సీఐ హామీ ఇచ్చారు. గ్రామంలోనే పోలీస్‌ల పర్యవేక్షణలో మృతుడి అంత్యక్రియలను పూర్తిచేశారు.


చేగుంట - మెదక్ రహదారిపై బైఠాయించిన మృతుడి బంధువులు



నెత్తురోడుతున్న 161, 65వ నంబర్ జాతీయరహదారులు

● నిండు ప్రాణాలను మింగేస్తున్న అతివేగం

● కనిపించని నాందేడ్-అకోలా రహదారి సర్వీస్ రోడ్లు

● సంగారెడ్డి నుంచి జహీరాబాద్ దారిలో దాబాలతో ట్రాఫిక్


కంది మండలం మామిడిపల్లి వద్ద 161 హైవేపై ప్రమాదంలో ముగ్గురు యువకుల మృతి(ఫైల్)

సంగారెడ్డి క్రైం, ఆగస్టు 5 : జిల్లాలోని జాతీయ రహదారులు నెత్తురోడుతున్నాయి. వాహనాల అతివేగం, వాహనదారుల నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోతున్నాయి. రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనదారులు ఇష్టారీతిగా వాహనాలు నడుపుతున్నారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని పోలీసులు ఓ వైపు హెచ్చరిస్తూ వాహన తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తున్నప్పటికీ వాహన చోదకుల్లో మాత్రం మార్పు రావడం లేదు.

నాందేడ్ - అకోలా హైవే రక్తసిక్తం

సంగారెడ్డి- నాందేడ్-అకోలా 161 జాతీయ రహదారిని ఇటీవలే కొత్తగా విస్తరించారు. కానీ కొన్ని ప్రాంతాల్లో సర్వీస్ రోడ్లు లేకపోవడం, ఫ్లైఓవర్ లేకపోవడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు రోడ్డు దాటుతున్న క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. అందోల్, చౌటకూరు, పుల్కల్ మండల పరిధిలోని పలు గ్రామాల వద్ద సర్వీస్ రోడ్లు సరిగ్గా లేవు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు రోడ్డుపైకి రావాలంటేనే జంకుతున్నారు. అందోల్ మండలం డాకూరు శివారులో ఫిబ్రవరి 26వ తేదీన రోడ్డుపై నిల్చున్న వారిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందగా పలువురికి గాయాలయ్యాయి. తాజాగా జూలై 25వ తేదీ తెల్లవారుజామున కంది మండలం మామిడిపల్లి వద్ద 161 జాతీయ రహదారిపై బైక్‌పై వెళ్తున్న ముగ్గురు యువకులు టాటా కంటైనర్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. యువకులంతా పుల్కల్ మండలం గొంగ్లూర్, గంగోజిపేటకు చెందిన వారు. జిల్లా పోలీసుల గణాంకాల ప్రకారం... ఈ సంవత్సరం జూలై నెలాఖరు వరకు మొత్తం 492 రోడ్డు ప్రమాదాలు జరుగగా 199 మంది మృత్యువాత పడగా 574 మంది క్షతగాత్రులయ్యారు.

65వ నంబరుపై యాక్సిడెంట్ స్పాట్లు

65వ నంబరు జాతీయ రహదారిపై ఎంతో అప్రమత్తంగా ఉంటేనే గమ్యస్థానాన్ని సురక్షితంగా చేరుకోగలం. ఈ జాతీయ రహదారి హైదరాబాద్-ముంబయి ప్రధాన రహదారి కావడంతో రోజూ భారీ వాహనాలు వేల సంఖ్యలో తిరుగుతుంటాయి. ముఖ్యంగా షిర్డీకి ప్రైవేట్ ట్రావెల్స్ ఎక్కువగా వెళ్తుంటాయి. ఈ దారిగుండా ముంబయికి వాహనాల రాకపోకలు ఎక్కువగానే ఉంటాయి. ప్రస్తుతం ఈ రోడ్డును ఆరులేన్లుగా విస్తరిస్తున్నారు. దీంతో సాయంత్రం ఈ రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించిపోతోంది. సంగారెడ్డి నుంచి జహీరాబాద్ వరకు జాతీయ రహదారికి ఇరువైపులా దాబాలు ఉన్నాయి.

హైవే పక్కనే భారీ వాహనాల పార్కింగ్

సంగారెడ్డి జిల్లాలోని 65వ నంబరు, 161వ నంబరు జాతీయ రహదారుల పక్కన పెట్రోల్ బంకుల వద్ద భారీ వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు రహదారుల పక్కన అనధికారికంగా పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల దారులు అతి వేగంగా వెళ్తూ రోడ్డు పక్కనే పార్కింగ్ చేసి ఉన్న భారీ వాహనాలను చూసుకోకపోవడం వల్ల వెనుకవైపు నుంచి ఢీకొడుతున్నారు. రాత్రి వేళల్లో అయితే మరీ ప్రమాదకరంగా మారుతున్నాయి. గంటల తరబడి భారీ వాహనాలు జాతీయ రహదారుల పక్కన పార్కింగ్ చేస్తున్న విషయాన్ని జిల్లా పోలీసులు సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

నాలుగేళ్ల కాలంలో జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు

సంవత్సరం	2021	2022	2023	2024 (జూలై వరకు)
ప్రమాదాలు	729	798	807	492
మృతులు	433	466	411	199
క్షతగాత్రులు	655	754	774	574

కొన్ని దాబాలలో సిట్టింగ్‌లు కూడా నిర్వహిస్తుండటంతో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ జాతీయ రహదారిపై మల్కాపూర్, పెద్దాపూర్, సదాశివపేట, బుదేరా, కంకోల్, జహీరాబాద్ తదితర ప్రాంతాలను జిల్లా పోలీసులు యాక్సిడెంట్ స్పాట్లుగా గుర్తించారు. ఈ రహదారి పక్కనే ఉన్న గ్రామాల ప్రజలు రాత్రివేళల్లో రోడ్డు మీదుకు రావాలంటేనే జంకుతున్నారు. భారీ వాహనాల అతివేగం, అజాగ్రత్త కారణంగా వేలాది మంది అమాయక ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. అతివేగం, మద్యం సేవించి వాహనాలను నడపడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. జాతీయ రహదారులపై వాహనాలను జాగ్రత్తగా నడపాలి. అతివేగం, నిర్లక్ష్యం ప్రదర్శించకూడదు. హైవేలపై అవసరం లేని చోట యూటర్న్‌లను మూసివేశాం.

- చెన్నూరి రూపేష్, సంగారెడ్డి జిల్లా ఎస్పీ

ఇల్లు చక్కబెట్టనోళ్లు గ్రామాన్ని శుభ్రంగా ఎలా ఉంచుతారు?

● టేక్మాల్ పంచాయతీ అధికారిపై మెదక్ కలెక్టర్ మండిపాటు

టేక్మాల్ ఆగస్టు 5: ఇల్లు చక్కబెట్టనోళ్లు గ్రామాన్ని ఏం పరిశుభ్రంగా ఉంచుతారని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ టేక్మాల్ పంచాయతీ అధికారులపై మండిపడ్డారు. సోమవారం ఆయన టేక్మాల్, బొడ్మాట్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పురావిధుల గుండా తిరుగారు. టేక్మాల్ బస్టాండ్ ఆవరణలో గుంతల్లో మట్టి పోయించలేదని పంచాయతీ కార్యదర్శిపై మండిపడ్డారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంక్, ఇతర సామగ్రిలో నీరు నిల్వ ఉండడంతో దోమలు ఆవాసం చేస్తున్నాయని, పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించి, మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్నం భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొడ్మాట్‌పల్లి గ్రామంలోని హెల్త్‌క్యాంప్‌ను సందర్శించారు. పాఠశాలలో మొక్కలు నాటారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో రియాజొద్దీన్, ఏపీవో పౌలు, ఏపీఎం రామకృష్ణ, నాయకులు ఉన్నారు.



టేక్మాల్‌లో నిర్వహించిన ర్యాలీలో మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

ఆరుబయట చెత్త వేస్తే అనర్థాలు

సంగారెడ్డి టౌన్, ఆగస్టు 5 : ఆరు బయట చెత్తను వేయడం వల్లనే అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం పట్టణంలోని 33వ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మీరవి అధ్యక్షతన నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పారబోయడం ద్వారా దోమలు వ్యాపించి సీజనల్ వ్యాధులతో పాటు కుక్కలు, పందులు స్వైర విహారం వల్ల అనేక రకాల సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మునిసిపాలిటీ వాహనాల్లోనే చెత్తను వేయాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం పెంపొందించడం కోసం ఐదు రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మొక్కను నాటి నీళ్ల పోశారు. ఈ సందర్భంగా స్వచ్ఛదనం-పచ్చదనం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనదపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్, వార్డు కౌన్సిలర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణంలోని బీసీ గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని వంటశాలలను, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల ఆసక్తి, అభిరుచులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఆర్‌సీవో ప్రభాకర్, ప్రిన్సిపాళ్లు రజని, సంతోష్, మున్సిపల్ అధికారులు ఉన్నారు.


మొక్కను నాటుతున్న సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి

చదువుకు పేదరికం అడ్డు కాకూడదు : చక్రధర్‌గౌడ్

● బాసర ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన 22 మందికి ఆర్థిక సహాయం

నంగునూరు, ఆగస్టు 5 : చదువుకు పేదరికం అడ్డుకాకూడదని, నిరుపేద విద్యార్థుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని ఫార్మర్ ఫౌండేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ నాయకులు గాధగోని చక్రధర్‌గౌడ్ అన్నారు. సోమవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో బాసర ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన 22మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. నైపుణ్యం గల అధ్యాపకులతో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను చదివిన అనేకమంది ఉన్నత పదవులు ఉన్నారని గుర్తుచేశారు. నిరుపేద విద్యార్థుల కోసం తమ ఫార్మర్స్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఎవరైనా పేద విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఆర్థికంగా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామిగౌడ్, పలువురు నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులతో కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్

పశువులకు సకాలంలో వైద్యం అందించాలి

● సరిపోను వైద్య సిబ్బందిని నియమించాలని రైతుల ఆందోళన

కంది, ఆగస్టు 5 : పశువులకు, గొర్రెలకు, మేకలకు, పెంపుడు జంతువులకు సకాలంలో వైద్యం అందడంలేదంటూ మండలంలోని పలు గ్రామాల రైతులు సోమవారం కందిలోని ప్రాథమిక పశువైద్య కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. కాశీపూర్, చేర్యాల, మామిడిపల్లి, కంది తండా, ఎర్దనూర్ తండా, వడ్డెన గూడ తండాల రైతులు పశువైద్య కేంద్రానికి చేరుకుని సరిపోను వైద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈనెల 1వ తేదీన పశు వైద్యాధికారులు బదిలీ అయినప్పటి నుంచి గ్రామాల్లో పశు వైద్య సేవలు నిలిచిపోయాయని రైతులు ఆరోపిస్తున్నారు. కంది మండలంలోని 22 గ్రామాల్లో కలిపి దాదాపు 5వేలకు పైచిలుకు పశువులు, 11 వేలకుపైగా మేకలు, గొర్రెలు ఉన్నట్లు సమాచారం. అయితే కందిలో ఒక్క మహిళ వెటర్నరీ డాక్టర్‌ను మాత్రమే నియమించారు. ఆమె కూడ ఉదయం 11 గంటలు దాటినా విధులకు హాజరుకావడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. అంతేగాక గ్రామాల్లో తిరిగి వైద్యం చేయడానికి పశువైద్య సహాయకులను ఒక్కరినీ నియమించలేదు. ఉన్న మహిళా వెటర్నిటీ డాక్టర్ కూడా వారానికి మూడు రోజులు కోహీర్ మండలంలో, మరో మూడు రోజులు కంది మండలంలో విధులు నిర్వహిస్తున్నట్టు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వసంతకుమారి తెలిపారు. తమ పశువులు ఈ వర్షాకాలంలో ఎక్కువగా జబ్బుల బారిన పడతాయని, వాటికి సకాలంలో వైద్యం అందించకపోతే పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని రైతులు బెంబేలెత్తుతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని అన్ని గ్రామాలకు సరిపడా పశువైద్య సిబ్బందిని నియమించాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.


కంది పశువైద్య కేంద్రం ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

నిషేధిత జాబితాలోని భూములకు పాసుబుక్‌లు ఎలా ఇస్తారు?

● ప్రజావాణిలో లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ ఫిర్యాదు

రామచంద్రాపురం, ఆగస్టు 5 : నిషేధిత జాబితాలోని భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఎలా జారీ చేస్తారని కొల్లూరు లక్ష్మీపురం ప్లాట్‌ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రశ్నించారు. సోమవారం వారు రెవెన్యూ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని చిరువ్యాపారులు, ఉద్యోగులు 1984వ సంవత్సరంలో కొల్లూరులోని సర్వేనంబర్లు 174 నుంచి 190లలో వేసిన లే అవుట్‌లో ప్లాట్లలను కొనుగోలు చేశారన్నారు. అప్పట్లో కొందరి మూలంగా సమస్య ఏర్పడిందని చెప్పారు. అప్పటి నుంచి ఈ సర్వే నంబరులలో ఎవరికి పాసుబుక్కులు ఇవ్వకుండా పోరాటాలు చేస్తున్నామన్నారు. కొందరు లబ్ధిదారులు ప్రాణాలు పోగొట్టుకోగా వారి వారసులు ప్లాట్ల కోసం ఉద్యమిస్తున్నారని చెప్పారు. లోకాయుక్త తమకు అనుకూలంగా నివేదిక ఇచ్చిందన్నారు. అయినా, అధికారులు వారం రోజుల క్రితం సుమారు 30 ఎకరాల భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించారని, ఈ భూమిలో ఎవరికి పాసుపుస్తకాలు జారీ చేయవద్దంటూ తహసీల్దార్ సంగ్రాంరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సత్తయ్య, మూర్తి, రామ్మోహన్, సురేంద్ర, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి నవోదయ విద్యాలయంలో అథ్లెటిక్ మీట్

● రెండు రోజుల పాటు క్రీడా పోటీలు

● పాల్గొననున్న తొమ్మిది జిల్లాల విద్యార్థులు


నవోదయ విద్యాలయంలో క్రీడా మైదానాన్ని సిద్ధం చేస్తున్న విద్యార్థులు

వర్గల్, ఆగస్టు 5 : వర్గల్ కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో బుధ, గురువారాల్లో క్లస్టర్ లెవల్ అథ్లెటిక్ మీట్‌ను నిర్వహించనున్నారు. విద్యాలయం ప్రాంగణం, క్రీడామైదానాలను అథ్లెటిక్ పోటీల కోసం సిద్ధం చేస్తున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లోని తొమ్మిది నవోదయ విద్యాలయాల నుంచి సుమారు వంద మంది పాల్గొనున్నట్లు ప్రిన్సిపాల్ రాజేందర్ తెలిపారు. ఈ అథ్లెటిక్ మీట్‌లో ఎంపికైన విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలోని నవోదయ విద్యాలయంలో ఈనెల 12, 13 తేదీల్లో జరిగే ప్రాంతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ వివరించారు.

అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

● ఆర్డీవో కార్యాలయం ఎదుట పోతారం(ఎస్)కు చెందిన బాధితుల ఆమరణ నిరాహార దీక్ష

● ఒకరి ఆత్మహత్యాయత్నం.. ఆస్పత్రికి తరలింపు

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 5 : కబ్జాకాలంలో ఉన్న తమని కాదని ధరణి పోర్టల్ ద్వారా అక్రమంగా పట్టా చేసుకుని అన్యాయం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోతారం(ఎస్) గ్రామానికి చెందిన 12 దళిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. సోమవారం బాధితులు ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. పోతారం(ఎస్) గ్రామ శివారులో ఉన్న భూములను తమ తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్నామని, వాటిని ఇతరులకు పట్టాలు చేసి అన్యాయం చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో ఇదే విషయంపై ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టామని, అప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఉండవని హామీ ఇచ్చి ప్రస్తుతం పట్టా చేశారని మండిపడ్డారు. న్యాయం జరిగే వరకు ఆర్డీవో కార్యాలయం ఎదుట దీక్ష కొనసాగిస్తామని తెలిపారు. బాధితుడైన వెంకటేశ్ సాయంత్రం ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. గమనించిన మిగతా వారు ఆయనను ఆస్పత్రికి తరలించారు.


ఆమరణ దీక్షలో బాధిత రైతులు

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 6వ వారం
తగ్గించబడిన ధరలతో కల్కి చిత్రాన్ని చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్: 90/-, 70/-, 50/-, టికెట్ రేట్స్: మల్టీప్లెక్స్: 110/-, 150/-,
ఎ.ఎం.బి. 150/-, ఏషియన్ సత్యం - 150/-,

సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00
సుష్మ - వనస్థలిపురం 11.00,6.00
తారకరామ కాంప్లెక్స్ - ఇసి.ఐ.ఎల్ 2.15,9.15
ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15pm
స్వప్న 70 - కాటెదాన్ 6.00pm
నర్తకి 70ఎంఎం - ఆల్వాల్ 11.30,2.30,6.30,9.30
జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
సాయిపూజ 70 - సూరారం 11.00,2.30,6.00,9.30
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.00,8.15
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,1.15,4.00,7.05,10.15
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00,4.30,7.15
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 12.50,7.05
సినీమార్క్ - ఆర్.సి.పురం 10.30,1.20,4.05,7.15,10.15
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.10,1.25,4.25,7.10,10.35
సినీపోలిస్ - ఉప్పల్ 10.35,1.15,4.35,7.10,10.35
ఏషియన్ రాధిక - కాప్రా 1.25,4.25,7.25,10.35
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.10,4.20,7.20,10.15
ఎంజెఆర్ సినీప్లెక్స్ - నార్సింగి 9.55,1.15,4.00,7.20,10.10
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00,9.30
షో మాక్స్ - చింతల్ 11.00,2.30,6.15,9.45
లక్ష్మీకళ - మూసాపేట్ 2.15,6.30,9.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.20,7.20,10.35
బి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.45pm
ఎం.పి మాల్ - కాచిగూడ 10.20pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.15,6.45,10.30
వెక్టెక్స్ సత్య - కవాడిగూడ 6.55pm
అశోకా హల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.00,10.30
సెంట్రల్ మాల్ - పంజాగుట్ట 1.00pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.10,7.20
ఇనార్బిట్ మాల్ - మాదాపూర్ 4.15pm(3D)
గలేరియా - పంజాగుట్ట 10.40pm(3D)
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.00pm(3D)
పివిఆర్ - ఎర్రమంజిల్ 7.20pm(3D)
పివిఆర్ - ముసారాంబాగ్ 4.15pm(3D)
ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి 1.10pm(3D)
ఆట్రియమ్ - గచ్చిబౌలి 4.00pm(3D)
మంజీరా మాల్ - కూకట్‌పల్లి 1.50pm
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 1.25pm(3D)
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.50pm(3D)
సినిమాస్ - బాలానగర్ 1.40pm
సినిమాస్ - చందానగర్ 4.20pm
సినీటౌన్ - మియాపూర్ 1.00pm(3D)
రాఘవేంద్ర - మల్కాజిగిరి 1.00pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.15pm
మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,7.00
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.45pm
స్కైమాల్ - సనత్‌నగర్ 1.00pm
టివోలి - సికింద్రాబాద్ 10.00,1.20,7.25,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30,4.15,7.00,10.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 12.45,6.45(3D)
GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం


సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.30,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15am
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,6.00
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.15
తారకరామ కాంప్లెక్స్ - ఇసి.ఐ.ఎల్ 11.15,6.15
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి 70 - కాప్రా 11.30,2.30,6.15,9.30
శ్రీసాయిరామ్ - మల్కాజిగిరి 2.30,9.45
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.15,2.15,6.00,9.00
శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్ 11.30,2.30
స్వప్న - కాటెదాన్ 11.15,6.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.15,5.50,11.05
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.50,1.50,4.40,7.30,10.40
సెంట్రల్ మాల్ - పంజాగుట్ట 11.05,4.40
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.40,10.50
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.45,4.40,11.00
ఇనార్బిట్ మాల్ - మాదాపూర్ 11.00,7.40
గలేరియా - పంజాగుట్ట 12.00,7.50
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.45,5.05
పివిఆర్ - ఎర్రమంజిల్ 12.00,10.50
పివిఆర్ - ముసారాంబాగ్ 12.00,10.50
ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి 1.10,7.30
ఆట్రియమ్ - గచ్చిబౌలి 7.10pm
బి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.50,10.40
ఎం.పి మాల్ - కాచిగూడ 4.30,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00,7.35,10.40
వెక్టెక్స్ సత్య - కవాడిగూడ 1.30,7.35
అశోకా హల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,10.15,7.25
మంజీరా మాల్ - కూకట్‌పల్లి 4.45,10.45
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 1.40pm
మంత్రా మాల్ - అత్తాపూర్ 10.35,2.05
సుధా - శాలిబండ 11.40am
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00,4.30,8.15
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 11.00,1.30,4.50,7.50,10.15
సినీమార్క్ - ఆర్.సి.పురం 10.50,1.55,4.35,7.35,10.35
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35,1.25,7.50,10.35
ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.45,7.45,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.25,1.25,4.35,10.30
ఎంజెఆర్ సినీప్లెక్స్ - నార్సింగి 11.30,6.30,9.30
మూవీటైమ్ - అమీర్‌పేట 1.35,7.30
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.30,5.15,10.30
స్కైమాల్ - సనత్‌నగర్ 2.00,7.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.40pm
సినిమాస్ - బాలానగర్ 11.00,4.10,7.40
సినిమాస్ - చందానగర్ 10.20,5.00,10.10
సినీటౌన్ - మియాపూర్ 4.50pm
రాఘవేంద్ర - మల్కాజిగిరి 11.10,4.50,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
షో మాక్స్ - చింతల్ 11.30,6.30,9.30
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.30,7.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.50,6.25,9.35
టివోలి - సికింద్రాబాద్ 4.40pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,7.30,10.45
జె.పి.సినిమాస్ - చందానగర్ 11.05,1.15,4.50,7.30,10.40
GLOBAL CINEMAS RELEASE



గజ్వేల్ పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి



సిద్దిపేట టౌన్: చెత్తను తొలగిస్తున్న సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు తదితరులు



చేర్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న మునిసిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి, కౌన్సిలర్లు

'స్వచ్ఛదనం-పచ్చదనం'లో ఆదర్శంగా నిలపాలి

● శాసనమండలి సభ్యుడు డాక్టర్ వంటేరి యాదవరెడ్డి

గజ్వేల్, ఆగస్టు 5: స్వచ్ఛదనం-పచ్చదనంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌ను ఆదర్శంగా నిలపాలని శాసనమండలి సభ్యుడు డాక్టర్ వంటేరి యాదవరెడ్డి పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళితో కలిసి ప్రారంభించి, మాట్లాడారు. ఆయనవెంట మునిసిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, మునిసిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, కౌన్సిలర్లు భాగ్యలక్ష్మి, దుంబాల లక్ష్మీకిషన్‌రెడ్డి, వంబాల అర్చన శివకుమార్, అత్తెల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

●**సిద్దిపేట టౌన్:** స్వచ్ఛదనం-పచ్చదనంతో సిద్దిపేట హరితవనంగా మారుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు తెలిపారు. సోమవారం పట్టణంలోని 31, 16, 32, 33, 34వ వార్డుల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, ఇన్‌చార్జి కమిషనర్ ప్రేరణ, కౌన్సిల్ సభ్యులతో కలిసి స్వచ్ఛదనం-పచ్చదనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాజనర్సు, కౌన్సిల్ సభ్యులు బర్ల మల్లికార్జున్, శ్రీలతరాజు పాల్గొన్నారు.

●**హుస్నాబాద్‌రూరల్:** మండలంలోని పందిల్ల, పొట్లపల్లి గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనంను జిల్లా పరిషత్ సీఈవో రమేష్ ప్రారంభించి, వార్డులను తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి జగత్‌కుమార్ పాల్గొన్నారు.

●**చిన్నకోడూరు:** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రారంభించారు. ఎంపీడీవో జనార్ధన్, ఎంపీవో సోమిరెడ్డి పాల్గొన్నారు.

●**దుబ్బాక/మిరుదొడ్డి:** దుబ్బాక, మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల్లోని అన్ని గ్రామాల్లో, దుబ్బాక మున్సిపాలిటీల్లోని ఆయా వార్డుల్లో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనంపై అధికారులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనితాభూంరెడ్డి, కమిషనర్ రమేష్‌కుమార్, మిరుదొడ్డి, దుబ్బాక ఎంపీడీవోలు భాస్కర్‌శర్మ, గణేష్‌రెడ్డి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

●**చేర్యాల:** కొమురవెల్లిలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రత్యేకాధికారి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, చేర్యాల పట్టణంలో మునిసిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

●**కుకునూరుపల్లి:** మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో స్వచ్ఛదనం-పచ్చదనం ర్యాలీ నిర్వహించారు.

●**ములుగు:** ములుగు మండలం కొక్కొండ గ్రామంలో ప్రత్యేకాధికారి రామచంద్రారరావు ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, వైద్యాధికారులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

●**వర్గల్:** పచ్చదనం పెంచేందుకు కృషి చేయాలని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని తునికిఖాల్సా గ్రామపంచాయతీ వద్ద స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఎంపీవో కలీం పాల్గొన్నారు.

●**ధూళిమిట్ట:** ధూళిమిట్ట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

●**కోహెడ:** కోహెడ మండలంలో సోమవారం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కోహెడ, తంగళ్లపల్లి, శనిగరం, గుండారెడ్డిపల్లి, కూరెళ్ల, ధర్మసాగర్‌పల్లి పాఠశాలల్లో అధికారులు మొక్కలు నాటారు. తహసీల్దార్ సురేఖ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●**మద్దూరు:** మద్దూరు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనంపై ఎంపీడీవో రామ్మోహన్, తహసీల్దార్ సంజీవ్‌కుమార్, ఎంఈవో ఉదయ్‌భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు.

●**రాయపోల్:** స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా సోమవారం రాయపోల్ గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించి అక్కడి నుంచి ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, ఎంపీవో శ్రీనివాస్, వడ్డెపల్లిలో తహసీల్దార్ దివ్య పాల్గొన్నారు.

●**జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్, పీర్లపల్లి, తిగుల్ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పీర్లపల్లి, తిగుల్‌లో ఎంపీడీవో యాదగిరి పాల్గొన్నారు.

●**కొండపాక:** మండలంలోని మర్పడగ, దుద్దెడ, కొండపాక తదితర గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

●**దౌల్తాబాద్:** దౌల్తాబాద్ మండలంలో స్పెషల్ అధికారి లింగస్వామి, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సయ్యద్‌ఘపూర్, దొమ్మాట పంచాయతీ కార్యదర్శి భిక్షపతి పాల్గొన్నారు.

●**బెజ్జంకి:** మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు ర్యాలీలు నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ వరదరెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

●**మర్కుక్:** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్‌లో మాజీ సర్పంచ్ రాములుగౌడ్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

●**హుస్నాబాద్‌రూరల్:** పర్యావరణ పరిరక్షణ కోసం తమ ఇంటి పరిసరాల్లోని తడిచెత్త-పొడిచెత్తను వేరుచేసి ఇవ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత పేర్కొన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో ఇంటింటికి ప్లాస్టిక్ బుట్టలను పంపిణీ చేశారు.

ప్రజల రక్షణ కోసం కమ్యూనిటీ కాంటాక్ట్: ఏసీపీ



పట్టుకున్న మద్యాన్ని చూపుతున్న ఏసీపీ మధు, పోలీసు సిబ్బంది

నంగునూరు, ఆగస్టు 5: ప్రజలకు రక్షణ, భద్రత కల్పించడం కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్టు సిద్దిపేట ఏసీపీ మధు అన్నారు. సోమవారం నంగునూరులో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా నార్కోటిక్ డాగ్‌స్క్వాడ్స్‌తో అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో, కాలనీల్లో, గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారనే విషయం ఈ కార్యక్రమం ద్వారా తెలుస్తుందని తెలిపారు. తనిఖీల్లో భాగంగా 44 మోటార్ సైకిళ్లను, ఒక ట్రాక్టర్‌ను, మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, దుబ్బాక సీఐ శ్రీనివాస్, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, రూరల్ ఎస్ఐ అపూర్వరెడ్డి, త్రీటౌన్ ఎస్ఐ చంద్రం పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

చిన్నకోడూరు, ఆగస్టు 5: గత అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మారుస్తానని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ముదిరాజ్ సంఘం నాయకులు తహసీల్దార్ జయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు యామధర్మ, నాయకులు నాగేందర్, దేవయ్య, శ్రీనివాస్, నాగరాజు, రాజేష్ పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మిరుదొడ్డి/దౌల్తాబాద్, ఆగస్టు 5: అక్బర్‌పేట-భూంపల్లి మండలం చౌదర్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలకు, గర్భిణులకు సాముహిక సీమంతాలను నిర్వహించారు. విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వరూప, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయ, చంద్రకళ, ఆరోగ్య సిబ్బంది పుష్పలత, వేణు పాల్గొన్నారు. అలాగే దౌల్తాబాద్ మండల పరిధి సూరంపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలపై గ్రామంలో వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.



చౌదర్‌పల్లిలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

'భవన నిర్మాణ కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలి'

జగదేవ్‌పూర్, ఆగస్టు 5: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని బీఎస్ఆర్‌కేఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నర్ర భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జగదేవ్‌పూర్ మండలంలోని మునిగడపలో బీఎస్ఆర్ఎస్ 21వ ఆవిర్భావాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులందరూ కేక్ కట్‌చేసి, బీఎస్ఆర్‌కేఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఆర్ కేఎస్ మండలాధ్యక్షుడు ఆశయ్య, నారాయణరెడ్డి, బాలేశం, నర్సింహులు, రమేష్, మల్లేశం పాల్గొన్నారు.

'రేవంత్ పాలనలో దళిత, బహుజనులకు రక్షణ కరువు'

సిద్దిపేట టౌన్, ఆగస్టు 5: సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో దళిత, బహుజనులకు రక్షణ కరువైందని బీఆర్ఎస్ సిద్దిపేట నాయకుడు మెరుగు మహేష్ మండిపడ్డారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దళిత వర్గాల ప్రజలకు రక్షణ కరువైందన్నారు. షాద్‌నగర్ ప్రాంతంలో దళిత మహిళకు దొంగతనం అంటగట్టి, అక్రమంగా నిర్బంధించి, థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ, బట్టలు సైతం ఊడదీసి నీచంగా వ్యవహరించిన పోలీసుల తీరు ప్రజాగ్రహానికి గురిచేసిందని మండిపడ్డారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ దళిత నాయకులు జాజుల చందు, పెరిక మధు, సానాదుల బాలపోచయ్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌బియ్యం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి

● ఎమ్మార్పీఎస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బింగి పవన్

నారాయణరావుపేట, ఆగస్టు 5: నారాయణరావుపేట మండల కేంద్రంలోని రేషన్ దుకాణం-3లో లబ్ధిదారులకు బియ్యం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బింగి పవన్ అన్నారు. సోమవారం తహసీల్దార్ ఉదయశ్రీకి గ్రామస్థులతో కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని రేషన్ డీలర్ తన సొంత ఇంటివద్ద బియ్యం ఇవ్వడం వల్ల 1.5 కిలోమీటరు దూరం వెళ్లాల్సి వస్తుందన్నారు. వెంటనే డీలర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

'ఎస్సీ వర్గీకరణను పునఃపరిశీలించాలి'

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 5: ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః పరిశీలించాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల నర్సింహులు అన్నారు. సోమవారం పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తీర్పు న్యాయబద్ధంగా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ప్రతినిధులు గుడిమల్ల సత్తయ్య, కోదాడ శ్రీనివాస్, మెరుగు మహేష్, జంజీరపు ఎల్లేష్ పాల్గొన్నారు.

దళిత మహిళపై పోలీసుల దాడి దారుణం

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 7: పోలీసులు దళిత మహిళ పట్ల ప్రవర్తించిన తీరు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా షాద్‌నగర్‌లో దొంగతనం అంగీకరించాలంటూ దళిత మహిళ సునీత, ఆమె భర్త భీమయ్యపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. సోమవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ పోలీసుల తీరుపై మండిపడ్డారు. ఇందిరమ్మ పాలనలో మహిళలపై దాడులు, అఘాయిత్యాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ధ్వజమెత్తారు. దంపతులను చిత్రహింసలకు గురిచేసిన షాద్‌నగర్ డిటెక్టర్ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి అధిక స్థానాలు

ములుగు, ఆగస్టు 5: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ములుగు మండలంలో అత్యధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని బీజేపీ సీనియర్ నాయకుడు చింతల అరుణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వంటిమామిడిలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో కేంద్రం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, ఈ ఐదేళ్లు కూడా కేంద్రం నుంచి అధిక నిధులు తేవడానికి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కృషి చేస్తున్నారని అన్నారు.

బీఆర్ఎస్వీ డిగ్రీ కాలేజీ కమిటీ ఎన్నిక

సిద్దిపేట క్రైం, ఆగస్టు 5: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో కళాశాల కమిటీని ఏర్పాటు చేశారు. తృతీయ సంవత్సరానికి చెందిన ఉదయ్‌కుమార్‌ను కళాశాల అధ్యక్షుడిగా నియమించారు. గర్ల్స్ కమిటీ అధ్యక్షురాలిగా కుమ్మరి రామదేవిని, కన్వీనర్‌గా రమ్య నియమించారు. బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకటి నవీన్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు మహిపాల్‌గౌడ్, చిన్నకోడూరు మండలాధ్యక్షుడు గుజ్జు రాజు, రూరల్ మండలాధ్యక్షుడు బండి శ్రీకాంత్, నారాయణరావు పేట మండలాధ్యక్షుడు ఆకుల సతీష్, అర్బన్ అధ్యక్షుడు కోడెల నరేష్‌తో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇరుగంటి రమేష్,రాగరం రాము యాదవ్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడి రాజీనామా

వర్గల్, ఆగస్టు 5: పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్ష పదవికి వర్గల్ మండలం గుంటిపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జే.శ్రీధర్‌రెడ్డి రాజీనామా చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యారంగానికి పట్టుకొమ్మలు అయిన ఎస్జీటీల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయూతో పాటు అన్ని సంఘాలు వైఫల్యం చెందాయన్నారు. ఎస్జీటీల సమస్యల విషయంలో పీఆర్టీయూ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నందున సంఘం ప్రాథమిక సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేసి, ఎస్టీయూలో చేరుతున్నట్లు తెలిపారు.

సమాచారం

'భూ నిర్వాసితులను ఆదుకోవాలి'

గజ్వేల్, ఆగస్టు 5: మల్లన్నసాగర్ భూనిర్వాసితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో మల్లన్నసాగర్ భూనిర్వాసితులతో కలిసి సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేశారు.

యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు: సీఐ

హుస్నాబాద్‌రూరల్, ఆగస్టు 5: యువత గంజాయి, మత్తుపదార్థాల జోలికి వెళ్లొద్దని సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామంలో మత్తు పదార్థాల నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మట్లాడుతూ యువత పెడదారులు పట్టకుండా, తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేష్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 5: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సమీపంలో ఉన్న సురభి వైద్య కళాశాలలో మారిన చట్టాలపై విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు లాయర్ స్వామి భారతదేశంలో నేర శిక్ష చట్టాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మెడిసిన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఉస్మానియా ఫోరెన్సిక్ హెచ్‌వోడీ రమణమూర్తి, వైద్య కళాశాల డీన్ మహ్మద్ రఫీ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్

చేర్యాల, ఆగస్టు 5: చేర్యాల మునిసిపల్ కమిషనర్‌గా ఎస్.నాగేందర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డుల్లో సంతకాలు చేసి విధుల్లో చేరారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీలో భాగంగా జీహెచ్‌ఎంసీలో పనిచేస్తున్న నాగందర్‌ను చేర్యాలకు నియమించిన విషయం విదితమే.

ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు కల్పిస్తాం: ఎమ్మెల్యే

బెజ్జంకి, ఆగస్టు 5: ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు కల్పిస్తామని అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం అభినందనీయమని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత నియోజకవర్గానికి వస్తున్న ఎమ్మెల్యేకు సోమవారం కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు బెజ్జంకి క్రాసింగ్ రాజీవ్ రహదారిపై పుష్పగుచ్చాలు అందించి, పూలమాలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్డినెన్స్ ద్వారా గ్రూప్-1, 2,3 పరీక్షల్లో రిజర్వేషన్లను అమలు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల అమలుపై మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బెజ్జంకి క్రాసింగ్ నుంచి ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, మండలాధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు శంకర్, రాములు, ఆయా గ్రామాల చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బెజ్జంకి క్రాసింగ్‌లో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ నాయకులు

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● జనగామ డీసీసీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి

చేర్యాల, ఆగస్టు 5: మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించడంతో పాటు డ్వాక్రా సంఘాలకు రుణాలు విరివిగా అందించి ఆత్మగౌరవంతో జీవించేందుకు పాటుపడుతుందన్నారు. పాఠశాలల నిర్వహణ బాధ్యత లకోసం అమ్మ ఆదర్శ కమిటీలను నియమించిందన్నారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలిగా దాసరి కళావతి, ప్రధాన కార్యదర్శిగా తోళ్ల రాజేశ్వరి, సంయుక్త కార్యదర్శిగా నాగిళ్లభాగ్య, మండలాధ్యక్షురాలిగా రేకులపల్లి విజయలక్ష్మి, చేర్యాల పట్టణ అధ్యక్షురాలిగా వంగ జయప్రదను నియమించగా, మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మితో కలిసి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కొమ్ము రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, పట్టణాధ్యక్షుడు మంచాల చిరంజీవులు పాల్గొన్నారు.



మహిళా కమిటీ ప్రతినిధులకు నియామకపత్రాలు అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

నేడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ వర్ధంతి

● అమరవీరుల స్తూపం వద్ద సభ ఏర్పాట్లు

హుస్నాబాద్‌రూరల్, ఆగస్టు 5: ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సభను హుస్నాబాద్‌లో ఈనెల 6న నిర్వహించేందుకు ప్రజాసంఘాలు, జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. హుస్నాబాద్‌లో అమరవీరుల స్తూపం నిర్మించి దాదాపు 33 ఏళ్లు గడిచింది. ఆసియాఖండలంలోనే అతి పెద్ద రెండవ స్తూపంగా చరిత్రకెక్కిన ఈ స్తూపం ప్రారంభోత్సవానికి గద్దర్, వరవరరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. గద్దర్ చేతుల మీదుగా అమరవీరుల స్తూపం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం స్తూపాన్ని గ్రీన్‌టైగర్స్ పేరిట పేల్చడంతో నేలమట్టమైంది. 33 ఏళ్ల తర్వాత జేఏసీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద గద్దర్ ప్రథమ వర్ధంతి సభ ఏర్పాటుకు సర్వం సిద్ధం చేశారు. స్తూపం పరిసర ప్రాంతాన్ని ఎక్స్‌కవేటర్‌తో శుభ్రం చేశారు. 33 ఏళ్ల తర్వాత స్తూపం వద్ద గద్దర్ వర్ధంతి సభకు ఏర్పాట్లు చేపట్టడంతో చర్చనీయాంశంగా మారింది. ఈ సభకు రాష్ట్ర మంత్రి పొన్నం హాజరుకానున్నట్లు ప్రజాసంఘా నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, మేకల వీరన్నయాదవ్, కొయ్యడ కొంరయ్య వడ్డెపల్లి మల్లేశం పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముక్కెర సంపత్, గడిపె మల్లేశం, బత్తుల చంద్రమౌళి పాల్గొన్నారు.



సన్నాహక సమావేశంలో జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు

కుడిచెరువును సందర్శించిన జనగామ ఎమ్మెల్యే 'పల్లా'



చేర్యాల పట్టణంలోని కుడిచెరును పరిశీలిస్తున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, ఆగస్టు 5: చేర్యాల పట్టణంలోని కుడిచెరువును సోమవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. గతంలో ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో ఉనికి కోల్పోయింది. చెరువులో తుంగ, తుమ్మ చెట్లు విహీనంగా మారడాన్ని పరిశీలించి తహసీల్దార్ సమీర్ అహ్మద్‌ఖాన్‌తో పాటు నీటిపారుదల శాఖాధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం ఇటీవల మాతృ వియోగం పొందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డిని పరామర్శించారు అలాగే మాతృవియోగం పొందిన మునిసిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ మంగోలు చంటితల్లి సంస్మరణ సభలో పాల్గొని నివాళులర్పించారు. ఆయనవెంట మునిసిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి, పార్టీ మండలాధ్యక్షుడు అనంతుల మల్లేశం, మాజీ జడ్పీటీసీ సిలివేరు సిద్ధప్ప, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చింతమడక విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సిద్దిపేట రూరల్, ఆగస్టు 5: ఈనెల 3న సిద్దిపేటలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో సిద్దిపేట రూరల్ మండలం చింతమడక పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గుండెల్లి నవదీప్ జావలిన్ త్రో విభాగంలో బంగారు పతకం సాధించి, ఈ నెల 7న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కొత్త రాజిరెడ్డి సోమవారం తెలిపారు. జావలిన్ త్రో విభాగంలో 9వ తరగతి చదువుతున్న పిట్ల సాయిచరణ్ కాంస్య పతకం సాధించాడని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ వెంకటస్వామిని అభినందించారు.

ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జిగా రాజేందర్

చేర్యాల, ఆగస్టు 5: ఎమ్మార్పీఎస్ టీఎస్ మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా పట్టణానికి చెందిన భూమిగారి రాజేందర్ నియామకమయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా రాజేందర్ మాట్లాడారు.

హనుమాన్ ఆలయంలో శ్రావణమాస వేడుకలు

తొగుట/కొండపాక/మిరుదొడ్డి, ఆగస్టు 5: తొగుట మండలం ఏటిగడ్డకిష్టాపూర్ వాగు గడ్డ వాగుగడ్డ హన్‌మాన్ ఆలయంలో సోమవారం శ్రావణమాస వేడుకలు ప్రారంభమయ్యాయి. ప్రతి సోమవారం, శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శ్రావణమాసం చివరి శనివారం ఇక్కడ పెద్దఎత్తున జాతర జరగడంతో పాటు బండ్ల ఊరేగింపును నిర్వహిస్తామని ఆలయ అర్చకులు దాతారు రవీందర్ తెలిపారు. సోమవారం ఆలయానికి బిగ్‌బాస్ ఫేం పల్లవి ప్రశాంత్ పూజలు చేశారు. శ్రావణమాసం సోమవారం సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మర్పడగ క్షేత్రంలో నిర్వాకుడు హరినాథ్‌శర్మ ఆధ్వర్యంలో సంతాన మల్లికార్జునస్వామికి ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. విజయ దుర్గామాతకు అర్చనలు చేశారు. కొండపాక ఆనంద నిలయంలో గల ఉమామహేశ్వర సహిత అష్టాదశ శక్తిపీఠ ఆలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని కలిగి ఉండాలని వేదపండితుడు రాజపున్నయ్యశర్మ అన్నారు. సోమవారం అమావాస్యను పురస్కరించుకుని మిరుదొడ్డి ఆరెపల్లి గ్రామాల శివారులోని శ్రీసదానందా ఆశ్రమంలో పూజలు నిర్వహించారు.

ఎస్సీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి



హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

హుస్నాబాద్‌రూరల్/దుబ్బాక/రాయపోల్/గజ్వేల్/చేర్యాల, ఆగస్టు 5: కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బత్తుల శంకర్‌బాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌బాబు మాట్లాడుతూ అంబేద్కర్ అభయహస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గాదాసు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేవేళ్లలో నిర్వహించిన సభలో ఎస్సీ డిక్లరేషన్‌కు అనుగుణంగా నిధులను మంజూరు చేయాలని బీజేపీ దుబ్బాక ఉపాధ్యక్షుడు బద్రి, దళితమోర్చా దుబ్బాక అధ్యక్షుడు కనకరాజు డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాక మున్సిపాలిటీ దళిత మోర్చా నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. రాయపోల్‌లో బీజేపీ మండలాధ్యక్షుడు రాజాగౌడ్, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు మంకిడి స్వామి, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు నర్సింహులు తహసీల్దార్ దివ్యకు వినతిపత్రం అందజేశారు. గజ్వేల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, పట్టణ సీనియర్ నాయకులు మధుసూదన్, బీజేపీ ఎస్సీ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె శేఖర్ తదితరులు పాల్గొన్నారు. చేర్యాలలో బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ లక్ష్మీనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట కనకయ్య, మద్దికుంట కరుణాకర్ పాల్గొన్నారు.

EDUCATION
★ రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్ : డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, B.Ed, B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. '4 నెల్లో పరీక్షలు. 8866977112, 339 AJH-15793

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి